



# ప్రపంచం

# ఒక నిరంతర

# "భోగయాత్ర!!"

# ప్రపంచం ఒక నిరంతర భోగయాత్ర!

రచన:హరిబాబు సూరానేని

విషయం:వ్యాసమాలిక

స్థలం:హరికాలం బ్లాగు

ఈ వ్యాసాలలో ప్రతిపాదించబడిన అన్ని విశ్లేషణాత్మకమైన విషయాలకు రచయితయే బాధ్యుడు.

## ఒక పాత జోకును ఒక కొత్త ఫోటోతో రిమిక్స్ చేస్తే - గాంధీఇజం!

అనగననగా ఒక వూళ్ళో ఒక రాజకీయ నాయకులుం గారు మహోత్సాహంతో తన రాజకీయ జీవితంలోని తొలి వుపన్యాసంలోనే నభూతోనభవిష్యతి అన్నంత గొప్పగా ఇరగదీద్దామని ప్రాంతీయ , జాతీయ , అంతర్జాతీయ విషయాలన్నిటి పైనా అవగాహన కల్పించుకుని ఒకానొక శుభముహూర్తంలో రాజు పెడలె రవి తేజము లలరగ అన్నట్టు బయలు దేరారు. ఇంకా రాజకీయ జీవితంలో అగ్రభాగానికి చేరుకోలేదు గాబట్టి దేవుడి కొద్దీ పత్రి అని తనకి తగ్గట్టుగా అన్ని హంగులూ కూర్చుకుని మైకు ముందుకు రాగానే ప్రాణం వుసూరు మనిపించింది. అంగబలం లేకపోవటంతో ప్రేక్షకుడు వొకే వొక్కడు దొరికాడు మరి!



మన సినిమా హీరోలు ప్రేక్షకులే నా దేవుళ్ళు అన్నట్టుగా ఆ యేక ప్రేక్షక వక్త కూడా తన దేవుణ్ణే అడిగాడు యెంతో గొప్పగా ప్రిపేరయి వచ్చాను, తీరా చూస్తే నువ్వొక్కడివే వున్నావు - యేం చెయ్యమంటావు అని. ఆ అమాయకుడు "అయ్యా,నేను గొడ్ల సావిట్లోకి గొడ్లకి మేతెయ్యాలని యెళ్ళా ననుకోండి ఒక్కటున్నా పది వున్నా పని పూర్తి చేసుకునే వస్తా గందా" అని లాజిక్కు లాగాడు! సూచన అర్ధమయి పోయింది, మేధావి గదా - ఇక తన సిలబసు తను ఫాలో అయిపోయాడు.

అంతా అయిపోయాక ఫీడు బాకు అడిగాడు, ప్రతి మనిషీ తన కష్టానికి ప్రతిఫలం కోరుకంటాడు గదా పాపం! వక్త గారి విజృంభణకి గట్టిపిండం కాబట్టి తట్టుకుని నిలబడ్డాడో, మరి శోష వచ్చినా తన మాట చెప్పాలి గాబట్టి తేరుకున్నాడో గానీ చెప్పాడు, "అయ్యా,నేను గొడ్ల సావిట్లోకి గొడ్లకి మేతెయ్యాలని యెళ్ళా ననుకోండి పది గొడ్లకి యేసే మేత వొక్క గొడ్డుకి యెయ్యను,అట్టా యెయ్యగూడదని నాకు తెలుసు గానీ మీకు తెలవనట్టుంది " – అని!

**కధామంజరి మేష్టారు కూడా బ్లాగు మూసేస్తానని బెదిరిస్తున్నారు!**

అప్పుడెప్పుడో వ్యూహాత్మకంగా బ్లాగు మూసేస్తున్నాను అనంగానే తధ్ధాస్తు దేవతలు పనిలేక గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుని కూర్చుని విసుగుపుట్టే టయానికి అనుకున్నానో యేమో రెచ్చిపోయి దీవించేసి ఉంటారు, ఇప్పుడిప్పుడు మెల్లమెల్లగా నిజంగానే విరక్తి పుడుతున్నది కొద్దిరోజులుగా!యెటు చూసినా ముసలి యెంటీవోడు కుర్ర శ్రీదేవితో రొమాన్సు చేస్తున్నంత దరిద్రంగా కనిపిస్తున్నాది దృశ్యమాన ప్రపంచమంతా = నా మనసు కేమైంది?(తొక్కయింది, తోలయింది - నీకసలు మనసంటూ ఉండి యేడ్చిందా?) నాకొక్కడికే అనుకుందామా అంటే కధామంజరి మేష్టారు ఒకసారి "<u>బ్లాగైనా మూసెయ్యాలి,బ్లాగు పేరైనా మార్చెయ్యాలి</u>" అని హడావిడి చేసి . అబ్బే న్యూమరాలజీ మీద ఉత్తుత్తి సెటైరు మాత్రమే అనేసినా మళ్ళీ ఇపుడు కొత్తగా "<u>లాభం లేదు,బ్లాగు మూసెయ్యాల్సిందే</u>" అని మరింత గాఠిగా అనేస్తున్నారు. నాకు నిజంగానే అనుమానం వొచ్చేసిందీసారి ప్రమాదం ముంచుకొస్తున్నదని!

మొగుడు లేని శూర్పణఖ మగాడి కావిలింతల కోసం దండకారణ్యంలో స్వైరవిహారం చేస్తూ సీత మొగుడికి ప్రపోజల్స్ పెట్టి యే కాడికి తెచ్చుకుందో చూసి కూడా యేమీ నేర్చుకోని తెడ్డుశ్రీ లాగ మొగుడు నెట్ కనెక్షను బందు జేసినా ఆగకుండా అన్ని రకాల దొడ్డి దారులూ దొంగ దారులూ వెతుక్కుని భయంకరమైన వికట అట్టహాసా(భ.వి.అ.హా)లు చేసుకుంటూ బ్లాగుల్లో తిరుగుతున్న భేతాళిక దెబ్బ ఈయనకి గూడా తగిలిందా యేంటి? ఇదివరకెప్పుడూ లేనిది శ్యామలీయం మేష్టారు కూడా తన కామెంట్లని తనే తొలగించుకుంటున్నారు,హవిటో? దాని గాలి సోకినా దాని బుద్ధులే వస్తాయేమో - సీనియరు బ్లాగర్లే ఇట్టా అయిపోతే జూనియరు బ్లాగర్ని నా పరిస్థితేంటి?

ఇలాంటి ఆలోచనలు మెదడును తొలుస్తుండగా డగా డగా డగా డగా రంజానూ ఆదివారం కలిసొచ్చేసరికి పిచ్చినిదర పోయా. అసలే రంజాను, మనం ఉపోషం ఉండకపోయినా గాలిలో ఎఫెక్టు ఉంటుందేమో, ఆపైన ఈ హిందూ వ్యతిరేక రాక్షసి భేతాళిక గురించిన ఆలోచనలు తోడవటంతో - ఒక భయంకరమైన కల వొచ్చేసింది. నా బ్లాగులో కంటెంటు యెత్తుకుపోయిందని భేతాళిక మీద యాగ్రీగేటరు/ప్రధానికి కేసు పెట్టానంట! "యెవరిని దండించాలి?" కధలో రాజుకి ఆఖరికి పిచ్చెక్కినంత పనై "అసలు వీడు ఈ కధంతా విప్పి చెప్పకపోతే యెవరో ఒకరికి శిక్ష వేసి ప్రశాంతంగా ఉందును గదా, నా మనశ్శాంతిని పోగొట్టాడు" అనిపించి జరిగిన కధంతా చెప్పిన బ్రాహ్మడికే శిక్ష వేసినట్టు ఈ భేతాళికని

దాని మొగుడే ఆపలేకపోయాడు నేనెలా ఆపగలుతాననుకున్నాడు అని నామీద పిచ్చి లెగిసి నన్నే జైల్లో పెట్టాడంట!

దాంతో నేను భక్త బ్లాగుదాసులా మారిపోయి "నను బ్రోవమనీ చెప్పవే బ్లాగమ్మ తల్లీ!" అనీ "యెవడబ్బ పోష్టులని కులుకుతు కామెంటేవు బ్లాగుచంద్రా" అనీ నాకు గుర్తుకొచ్చిన భక్తిపాటలుగా అనిపించే తింగరిపాటలు పాడుకుంటూ దొంగేడుపు యేడుస్తున్నానంట!ఇంతలో గభాల్న పెద్ద చప్పుడుతో భ్రామరీయమూ బండల్రావూ ఇహిహి తీవ్రవాదుల గెటప్పుల్లో జైలు గోడల్ని బద్దలు కొట్టుకుని వచ్చి వాళ్ళ భ.వి.అ.హ్ లతో కాపలావాళ్లని మూర్చపోయేటట్టు చేసి ధైర్యస్థుణ్ణి గనక వాళ్ళ భ.వి.అ.హ్ లకి సౌఘుమే కళ్ళు తేలేసిన నన్ను లాక్కొచ్చి ఇక్కడ కూలేసి మాయమైపోయారంట!అప్పటినుంచి ఇట్టా పడివున్నానంట!కటిక చీకటి!కన్ను పొడుచుకున్నా యేమీ కనబడేట్టు లేదు కన్నుపోవడం తప్ప, అందుకే కన్ను పొడుచుకోకుండా తీవ్రంగా ఆలోచిస్తూ ఇలా పోష్టుని వ్యాకోచింపజేస్తున్న నన్న మాట!

భ్రామరీయం అంటే తనని నేనెప్పుడూ విమర్శించలేదు గాబట్టి ఇంకా దీర్ఘంగా పరిశీలిస్తే కొన్నిచోట్ల తనని సమర్ధిస్తూ కామెంట్లేశాను గాబట్టి నన్ను తప్పించి ఉండొచ్చు, బండల్రావు యెట్లా వచ్చాడు నాకోసం?జప్రని పాప్యులర్ చేసుకోవటానికి తంటాలు పడుతూ దిక్కుమాలిన పెటడిట్టుదారీ విధానాన్ని చితక్కొట్టెయ్యాలంటూనే ఆ చితక్కొట్టే పని చెయ్యాలని ఉన్నప్పటికీ చెయ్యలేని మ్యూకనిష్టు సిద్ధాంతం కూడా తనలోని లోపాల్ని తొలగించుకుంటేనే(అసలు లక్ష్యమైన రర్గవహిసతమాజం వర్ణనలోని లోపాలకే దిక్కులేదు, ఇంక మిగతా లోపాలు సవరించుకోవటం అనేది ఎప్పటికైనా జరుగుతుందా - పిచ్చి గాకపోతే!) అది సర్వజనామోదయోగ్యం(ఆంధ్రోళ్ళని తిట్టడానికి దోపిడీ అన్న వొక్క ముక్కని అరువు తెచ్చుకుని లాగి పీకి పిండి పిసికి రాష్ట్రాన్ని తెచ్చుకున్న తెలంగాణోళ్ళే వాళ్ళకి దెబ్బవుతుందనుకున్నప్పుడు వాళ్ల రాష్ట్రంలో అధికారంలోకి వద్దామనుకుంటున్న లైనకస్టలని వొప్పుకోవట్లేదు, ఇంగ అందరూ వొప్పుకోవాలంట – హిహిహి!)అవుతుందనే భ్రమల్లో ఉండి పైకి తటస్థంగా కనబడే ఆ మ్యూకనిజం పక్షపాతి సీనులోకి యెట్టా వచ్చాడు, ఇందులో యేదో మోసం ఉంది!"అడాపావియా అక్కడి చర్చల్లో యెక్కువగా వేలు పెట్టి కామెంట్లు పెంచేది నువ్వే గదుడా?" అని యవస్సార్ పరమ భక్తుడైన ఒక అరవ తెలుగు బ్లాగరు వేసిన కర్ణకఠోరమైన కేక వినపడి భయంతో వొళ్ళు జలదరించి పోయింది! ఆహ్, పెటడిట్టుదారీ విధానంలోని లాభాపేక్ష యెంత మంచివాళ్ళనయినా దిగజారుస్తుంది గదా!అయితే, వాళ్ళిద్దరూ అనేకానేకమైన రహస్య కారణాల వల్ల ఇంకా గారిగా చెప్పాలంటే హిప్నటైజ్ చేసి మతం మారుస్తున్న లాంటి దుర్మార్గమైన వశీకరణకి బలయిపోయి ఆ భేతాళిక మగవాళ్ళ సైకాలజీ తెలుసుకుని గురిచూసి ప్రయోగించిన మనోవైజ్ఞానిక

## పునర్జన్మ అనేది ఇంకెంతోకాలం అభూత కల్పన కాదు - అది కూడా ప్రకృతిలో వాస్తవమే!

పునర్జన్మ అనే విషయాన్ని ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఇటీవలి వరకూ అంటరాని సబ్జెక్టుగా చూసి దూరం పెట్టేసింది!యెక్కువ శాతం విషయమంతా మతగ్రంధాలలోనే ఉంది.భారతీయ సనాతన ధర్మం తొలినుంచీ సకలజీవరాశులలోనూ సామాన్యలక్షణాలతో కనబడుతున్న వాటి మౌలికమైన తత్వాన్ని నిర్వచించడానికి జీవాత్మ అనే పదాన్ని వాడుతున్నది.పైగా సారభూతమైన భగవద్గీతలో "ఆత్మ నాశనము లేనిది" అని చెప్పి "ప్రాబడిన వస్త్రాల విడిచి నరుడెట్లు క్రొత్తవి తా ధరించు నట్లె జీర్ణ దేహాల వీడి నూత్న దేహాల ధరించు దేహి" అని చెప్పడం వల్ల పునర్జన్మ అనే భావన హిందూధర్మంలో సహజమైన విషయంగా అంగీకరించబడిందని తెలుస్తుంది!అబ్రహామిక్ మతాలైన జుదాయిజం, క్రైస్తవం, ఇస్లాం మతాలు వాటి ప్రధాన బోధనల్లో పునర్జన్మని తిరస్కరించినా వాటిలోని కొన్ని శాఖలు మాత్రం పునర్జన్మ విషయాన్ని ప్రస్తావిస్తున్నాయి!

"పుట్టినన్ చావు తథ్యమ్ము"అని తెలిసిన మనిషికి యెంత కాలం బతికినా ఇంకా తనివి తీరకపోవడం వల్లనో యేమో "మరుజన్మ ఉన్నదో లేదో!ఈ మమత లప్పుడే మవుతాయో?" అని బెంగ కూడా పుట్టి "చావన్ పుట్టుక తప్పదు" అని ధైర్యం చెప్పుకుని ఇప్పుడు చేసిన తప్పులు చేయకుండా అప్పుడు మరింత గొప్పగా బతుకుదాం లెమ్మని ఓదార్చుకోవడానికి ఈ అందమైన వూహ అతని బెంగ తీరుస్తుంది కాబోలు!హిందూ ధర్మంలో ప్రముఖమైన కర్మ-జన్మ-సంసారచక్రం అనే ఆధ్యాత్మిక భావన అవైదిక శ్రమణ సాంప్రదాయం నుంచి వచ్చిందని Patrick Olivelle అనే ఇండాలజిస్ట్ సూత్రీకరించాడు.దక్షిణాపథంలోని ద్రవిడసంస్కృతి నుంచి వైదికసంస్కృతి ఈ పునర్జన్మ సిద్ధాంతాన్ని స్వీకరించడ మనేది కూడా మరొక సంభావ్యత కావచ్చు!మరికొందరి విశ్లేషణ ప్రకారం ఈ పునర్జన్మ సిద్ధాంతం యొక్క అసలు ప్రతిపాదన బౌద్ధమతం లోనిది!పునర్జన్మ భావన ప్రాచీనకాలపు సాహిత్యంలో ప్రముఖంగా లేకపోవడానికీ బుద్ధుని తర్వాతికాలం నుంచి మొదలైన సాహిత్యం నుంచే విస్తృతంగా ఉండటానికీ అదే కారణం అయి ఉండాలి!

క్రీ.పూ 570 నుంచి క్రీ.పూ 495 మధ్యన జీవించిన పైధాగరస్ అనే గ్రీకు మేధావి పునర్జన్మలని సమర్ధించాడు.క్రీ,పూ 428 నుంచి క్రీ.పూ 348 మధ్యన జీవించిన మరో గ్రీకు మేధావి ప్లాటో తన రచనల్లో పునర్జన్మలకి సంబంధించిన ఉదాహరణల్ని కూడా ఉల్లేఖించాడు.అయితే క్రైస్తవం తన ప్రధాన సిద్ధాంతమైన "మారుమనస్సు పొందిన నరుడు భగవంతునిచే ఆశీర్వదించబడి సరాసరి దేవుని రాజ్యంలోనికి

ప్రవేశించగలడు" అన్న సూత్రీకరణతో పొసగనందున వ్యతిరేకించింది!కానీ వారిలో కొన్ని శాఖల వారు ఇప్పటికీ పునర్జన్మను ప్రస్తావిస్తున్నారు.అసలు శిలువ వేయబడి మరణించినాడని నిర్ధారించిన దైవపుత్రుడు జీసస్ రెండు రోజుల తర్వాత పునరుత్థానం ద్వారా పైకి లేవడం కూడా ఒక రకంగా చూస్తే పునర్జన్మయే కదా!ఆధునిక కాలంలో క్రీ.శ 19వ శతాబ్దానికి చెందిన Schopenhauer లాంటి అమెరికన్ మేధావులు భారతీయ సంస్కృతి వల్ల ప్రభావితులై ప్రతిపాదించగా Henry David Thoreau,Walt Whitman, Ralph Waldo Emerson లాంటివారు ఒక వేదికగా ఏర్పడి సమర్ధించడంతో విధిలేక క్రైస్తవ మతం కూడా Francis Bowen ద్వారా ప్రవేశపెట్టబడి Christian Metempsychosis పేరుతో నూతన కాలపు క్రైస్తవంలో పునర్జన్మ సిద్ధాంతం ఆమోదించబడటం మొదలైంది!

ఆధునిక శాస్తవేత్తలలో పునర్జన్మల గురించి శాస్త్రీయంగా పరిశోధించిన ఒకే ఒక వ్యక్తి - Dr. Ian Stevenson! అక్టోబర్ 31,1918లో పుట్టిన ఈ కెనడియన్ అమరికాలో సైకియాట్రిస్టుగా ప్రఖ్యాతుడై 2007 ఫిబ్రవరి 8న చనిపోయాడు.ఇతను యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియాకి సంబంధించిన స్కూల్ ఆఫ్ మెడిసిన్ విభాగంలో యాభయ్యేళ్ళు పని చేసినా 1957 నుంచి 1967 వరకూ సైకియాట్రీ విహాగానికి శాఖాధిపతిగా పనిచేసినా అందరికీ తెలిసింది మాత్రం పునర్జన్మల గురించి చేసిన సంచలనాత్మకమైన పరిశోధనల వల్లనే!ఇతను పునర్జన్మ సిద్ధాంతానికి సంబంధించి అప్పటివరకు శాస్త్రజ్ఞులు కూడా నమ్మలేని ఎన్నో విచిత్రమైన విషయాల్ని వెలుగులోకి తీసుకొచ్చాడు!ఆలోచనలు, జ్ఞాపకాలు, పుట్టుమచ్చలు ఇంకా దేహానికి తగిలిన గాయాలు కూడా గతజన్మ నుంచి మరుజన్మకి ప్రాప్తిస్తాయని ఆధారాలు చూపించి నిరూపించాడు.నలభయ్యేళ్ళకి పైన ప్రపంచమంతా కలయదిరిగి యెక్కడెక్కడ పునర్జన్మకి సంబంధించిన విషయం వెలుగులోకి వచ్చినా వాటినన్నిట్నీ శాస్త్రీయమైన పద్ధతిలో పరిశోధించి అవి నమ్మదగ్గవే అని నిర్ధారించుకున్న తర్వాతనే గ్రంధస్థం చేశాడు.

ఇతను సైన్సు అంటే యేమిటో తెలియని నిరక్షరకుక్షీ కాదు, శాస్త్రీయ పరిశోధనలు యెలా జరపాలో తెలియని మూర్ఖుడూ కాదు.ఇతను చేసినది కేవలం రికార్డు చెయ్యటం మాత్రమే, అదీ శాస్త్రీయమైన పద్ధతిలో!ఇతని పరిశోధన ప్రధానంగా పారాసైకాలజీకి సంబంధించిన విషయాలతో మొదలైంది.చాలాకాలం క్రితం నుంచీ చాలామంది శాస్త్రజ్ఞులకి గందరగోళంగా అనిపించి అటుకేసి వెళ్ళకుండా ఉన్నవైపుకి ఇతను ధైర్యంగా వెళ్ళాడు.అప్పటికే కొందరు వ్యక్తులు హిప్నటిక్ ట్రాన్సులో ఉన్నప్పుడు హఠాత్తుగా గతజన్మ జ్ఞాపకాల్ని చెప్పడం జరుగుతున్నది,కానీ ఇతను వాటికి విశ్వసనీయత ఉండదు గనక భౌతికపరమైన ఆధారాల కోసం ప్రయత్నించాడు!అంటే, అలాంటి వ్యక్తుల్ని ఇతర్లు చేస్తున్నట్టు హిప్నటిక్ ట్రాన్సులోకి

యేమిరా!ఈ బడుద్ధాయలు భారతీయవిజ్ఞానశాస్త్రము నపహాస్యము చేయుచుండిరి?

నేను మన దేశంలో పుట్టి తమ ఎజెండాకి విరుద్ధంగా ఉన్నదన్న ఒకే ఒక్క కారణంతో తాము పుట్టి పెరిగిన దేశపు చరిత్రనే మాయం చేసిన దౌర్భాగ్యుల్ని విమర్శిస్తే సూటిగా జవాబు చెప్పలేక ఆ ప్రసంగంలో ప్రస్తావించిన ఒక అప్రస్తుత విషయాన్ని పట్టుకుని భారతీయవిజ్ఞాన శాస్త్రాం -- అహ్హహ్హహ్హా అని నవ్విన మేధావుల కోసమే ప్రత్యేకంగా ఈ ప్రసంగం చేస్తున్నాను.వీటిల్లో యే ఒక్కటి కూడా నా స్వకపోలకల్పితం కాదు.ఇక్కడ నేను ప్రస్తావించిన ఆవిష్కరణల ప్రాచీనత కూడా యదార్ధమే!

పాకిస్తాను వాడు తమదేశం పావురం అనీ మనదేశం డేగ అనీ అర్ధం వచ్చే పుస్తకం రాసుకుని ఇక్కడ ఆవిష్కరించుకుని గుడ్విల్ కొట్టెయడానికి ప్రయత్నించినా వాడిపట్ల గట్టిగా నిరసన వ్యక్తం చేయ్యకూడదట – **నిజమే కావచ్చు, వర్గచైతన్యం యెక్కువగా ఉన్న కొద్దిమంది, మెజార్టీ ప్రజల కోరికల్ని పెట్టుబడిదారీ ఆర్ధిక విధానంలోని విషఫలాలుగా లెక్కగట్టి, పెట్టుబడిదారీ ఆర్ధికం తనలోని వైరుధ్యాలకి తనంతట తనే కూలిపోతుందని భయపెట్టి, అలా భయపడిన అమాయక చక్రవర్తులకి తరుణోపాయంగా వర్గరహితసమాజమనే మోక్షమార్గాన్ని చూపించి, దాన్ని వ్యతిరేకించిన వాళ్లకి వర్గశత్రువులని పేరు పెట్టి సాయుధపోరాటం పేరుతో పెద్దమొత్తంలో లేపెయ్యటం నచ్చిన వాళ్ళకి ఈ రంగులు పులమటం లాంటి బూర్జువా నిరసనలు సిల్లీగా అనిపిస్తాయి కాబోలు!** విదేశీయులు మన చరిత్రని భ్రష్టు పట్టించారంటే అర్ధం చేసుకోవచ్చు - ఈ దేశంలో పుట్టినవాళ్లే అంత ఘాతుకం తెలిసే చేశారు,అయినా పశ్చాత్తాపం లేకుండా ఇప్పుడు ఇతర్ల గురించి చరిత్రని యేకపక్షంగా మార్చేస్తున్నారని వదరుతున్నారు – సిగ్గు లేని మనుషులు!

**నాదబిందుకళాధరి అంటున్న పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రం!**

ఆదిశంకరులు రచించిన గురుపాదుకా స్తోత్రంలో "నాద బిందు కళా ధరి!" అనే విశేషణం ఉంటుంది.ఆధునిక విజ్ఞాన శాస్త్రం మూలకాలను వేరు చెయ్యటానికి ఉపయోగించే వాటిల్లో మూడు రకాల పరీక్షలు ముఖ్యమైనవి.చలనం ఉన్నచోట ధ్వనిఉంటుంది.ఆ ధ్వనికీ, చలనానికీ వాటికి కారణమైన శక్తికీ ప్రత్యక్ష సంబంధం ఉంటుంది కాబట్టి ధనాత్మకమైన కేంద్రకం చుట్టూ గుణాత్మకమైన అంశాలు తిరుగుతున్నప్పుడు పుట్టే ధ్వనిని అయస్కాంత ప్రతిధ్వని రూపంలో గుర్తిస్తారు.దీనిని Nuclear Magnetic

Resonance అంటారు.ఇది నాద స్థితి!మొదట్లో మూలకాల వర్గీకరణకి పరమాణు సంఖ్యని ప్రమాణం చేసుకున్నారు.కానీ ఒకే పరమాణు సంఖ్య ఉన్నప్పటికీ కొన్ని మూలకాల(Isotopes) ధర్మాలలో కొన్ని సూక్ష్మమైన భేదాలు కనపడటంతో ఇప్పటి శాస్త్రజ్ఞులు పరమాణువుల భారాన్ని ప్రమాణంగా తీసుకుంటున్నారు. ఇది బిందు స్థితి!ఇక ఆయా మూలకాల వాయుస్థితిలో ఉన్నప్పుడు కాంతిని ప్రసరింపజేసి తీసిన పరమాణు వర్ణపటాలు యెంతో ప్రధానమైనవిగా ప్రతి ఒకరికీ తెలిసినదే,ఇది కళా స్థితి!శక్తిస్వరూపం పేటిని ధరిస్తుందో తెలిసినవాడు మాత్రమే ఆ పదాన్ని వాడగలడు.

**గుడులన్ని తిరగగలవా నరహరి?స్థలమందు మర్మము తెలియగలవా ఓ నరహరి!**

McKim Malville అనే అమెరికన్ Astrophysicist భారతదేశం లోని కొన్ని పుణ్యక్షేత్రాల్ని పండితుల సహాయంతో తిరిగి చూసి వాటి విశేషాల్ని గమనించి ఆశ్చర్యపోయాడు.అవన్నీ ఆయా ప్రదేశాల్లో, రెండు విధాలైన భూభ్రమణాల వల్ల సూర్యకాంతి ప్రసరించే కోణాలలో ఉన్న కొన్ని ప్రత్యేకమైన క్షితిజరేఖాంశాల దగ్గిర నిలబడి భౌమఅయస్కాంతప్రవాహాల పరంగా కొన్ని ప్రత్యేకమైన లక్షణాల్ని ప్రదర్పిస్తున్నాయి!వారణాశి లోని 14 ఆదిత్య మందిరాలూ నెలల వారీగా సూర్యగమనపు దశల్నీ అంతర్దశల్నీ సూచిస్తున్నాయి!మొదట అతను ఆయా దేవుళ్ళకి భక్తుడై తీర్ధయాత్రలకి రాలేదు,అతని జ్ఞానసమీకరణలో వచ్చిన సాంకేతికమైన అనుమానాలను తీర్చుకోవడానికి వచ్చాడు!మనవాళ్ళు మాత్రం అసలు అనుమానమే లేకుండా "INDIAN SCIENCE IS A JOKE" అనేస్తున్నారు, యెక్కడుంది లోపం?

**యెన్ని ఫస్టులో ఈ మొద్దబ్బాయిలకి?**

10,000 సంవత్సరాల క్రితమే గంగా మైదానంలో మొదట వ్యవసాయం చేసింది ఇక్కడి వాళ్ళే!

10,000 సంవత్సరాల క్రితమే కుండల్ని తయారు చేసింది ఇక్కడి వాళ్ళే!

9,000 సంవత్సరాల క్రితమే రాగి వాదకం మొదలుపెట్టింది ఇక్కడి వాళ్ళే!

9,000 సంవత్సరాల క్రితమే పత్తిని నేసింది ఇక్కడి వాళ్ళే!

**శ్రీదేవి ముక్కందం పెంచిందెవడ్రా?శుశ్రుతుల వారండీ!రైటో - గుడ్ బాయ్!**

## దేవుడు లేడన్న గౌతమబుద్ధుడు విష్ణుదేవుడి అవతారం ఎప్పుడయ్యాడు!

క్రీ.పూ 623వ సంవత్సరంలో వసంత ఋతువు నందు ఒకనాడు పూర్ణచంద్రుడు నభోమండలం నుంచి జగత్తు నంతా వెన్నెల దుప్పటిని విసిరి పరిచినట్టున్న శుభసమయాన కపిలవస్తు నుంచి నిండుగర్భిణి యైన మాహామాయ ప్రసవం పుట్టింటిలో జరగాల్సిన సంప్రదాయం వల్ల దేవదాహ నగరానికి వెళ్తూ విడిది చేసిన లుంబిని వనంలోని ఒక సాల వృక్షపు నీడలో విశ్రమించి ఉన్నప్పుడు ఒక శిశువుని కన్నది.ఎప్పుడు పుట్టిందో తెలియని హైందవ సనాతన ధర్మాన్ని మినహాయిస్తే ప్రపంచంలో ఇప్పటికీ పూర్తి జవసత్వాలతో కొనసాగుతున్న అత్యంత ప్రాచీనమైన బౌద్ధమతాన్ని స్థాపించిన శాక్యముని గౌతమ సిద్ధార్ధుడే ఆ బాలుడు..316 సంవత్సరాల తర్వాత అశోకుడు ఇక్కడ నిర్మించిన స్మారకస్తంభం మీది శాసనం "హిద బుధె జతె శక్యముని" అని ప్రకటించింది,అంటే "శాక్యముని బుద్ధుడు ఇక్కడ జన్మించాడు" అని అర్ధం!

శిశువుతో తిరిగి కపిలవస్తు నగరానికే వచ్చింది మహామాయ.ఐదవ రోజున జాతకరచన కోసం వచ్చిన ఏడుగురు సిద్ధాంతులూ ఒకరితో ఒకరు కూడబలుక్కుని చెప్పినట్టు ఒకేసారి "ఇతడు ప్రపంచానికే చక్రవర్తి అవుతాడు,అయితే విరాగియై మానవాళిని అజ్ఞాన శృంఖలాల నుంచి బంధ విముక్తుల్ని చేసి తరతమ భేదాలు లేని ఆధ్యాత్మిక ప్రపంచానికి మకుటం లేని మహారాజు అవుతాడు!" అని చెప్పారు.పేరు కూడా సిద్ధార్ధుడు అని పెట్టారు అన్ని కోరికలూ తీరిపోయినవాడు అని అర్ధం వచ్చేటట్టు.తొమ్మిదవ రోజున తల్లి మాహమాయ చనిపోయినప్పటి నుంచీ ఆమె చెల్లెలు గౌతమి సరక్షణలో పెరిగి సిద్ధార్ధ గౌతముడయ్యాడు.

శుద్ధోధనుడు ఒక ఉపాయం ఆలోచించాడు,దుఃఖం వల్ల విరక్తి పుడుతుంది గాబట్టి అతని చుట్టూ ఎప్పుడూ సంతోషమే ఉండేటట్లు అన్ని జాగ్రత్తలూ తీసుకుని పెంచాడు.యుక్తవయస్సు రాగానే యశోధరతో వివాహం జరిపించాడు.అయితే రావలసిన మలుపు రానే వచ్చింది - ఒక రోజు చన్నుడనే సారధి రధాన్ని తోల్తూ నగర సందర్శన చేస్తున్నప్పుడు  ముడతలు పడ్డ దేహంతో కర్ర పోటేసుకుని నడుస్తున్న ఒక ముసలివాణ్ణీ, బంధువు లంతా రోదిస్తూ వెంట నడుస్తున్న ఒక శవయాత్రనీ, అంతర్ముఖుడై ప్రశాంతవదనంతో సాగిపోతున్న ఒక శ్రమణుణ్ణీ చూశాడు.ఆ శ్రమణుడిలో కనిపిస్తున్న దుఃఖరాహిత్యాన్ని అందరిలోనూ కనిపించేలా చెయ్యడమే నిజమైన ప్రజ్ఞ అనుకుని  కొడుకు పుట్టిన వార్త విన్నా సంతోషపడకుండా అదొక బంధనం అన్న స్థితికి అతి శీఘ్రంగా చేరుకుని ఎవరికీ చెప్పకుండా చన్నుడి సహాయంతో రహస్యంగా నగరం దాటి తనను వేధిస్తున్న ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోవడం కోసం శోధన మొదలుపెట్టాడు.



తొలిదశలో అప్పటికి చింతనాపరులు మామూలుగా చేసే ధ్యానం,యోగం,తపం అన్నిటినీ సాధన చేసినా అశాంతి మాత్రం పోలేదు.తన ప్రశ్నలకు జవాబులు దొరకలేదు.ఒక గురువు నుంచి మరో గురువుకు మారుతూ శుశ్రూషలు చేస్తూ తిరిగి తిరిగి ఉరువేల చేరుకున్నాడు.అక్కడి ప్రశాంతత అతనికి ఇక్కడే తన సమస్యకి పరిష్కారం లభించవచ్చునని అనిపించేటంతగా నచ్చింది.ఇక్కడ కాకపోతే ఎక్కడా సాధ్యపడదనుకుని కఠోరమైన దీక్ష పట్టాడు - శవాల మధ్య నిద్రించాడు, ముళ్ళపైన శయనించాడు, "ఒక సన్యాసి వెళ్ళగలిగిన స్థాయిలో తారాస్థాయికి చేరుకున్నాను.ఇతరులెవ్వరూ వూహించరానంత జ్ఞానదాహాన్ని అనుభవించాను.దేహభాగాలన్నీ పనికిరానివిగా అయి నాడులన్నీ తెగిన వీణ తీగల్లా మారేటంతగా..." అని అప్పుడు తను చేసిన తపస్సును గురించి తర్వాతి కాలంలో శిష్యులకి వర్ణించి చెప్పాడు.

అలాంటి స్థితిలో ఆరు సంవత్సరాలు గడిపినా ఎప్పటికైనా తన లక్ష్యం చేరుకోగలనన్న నమ్మకం కూడా కలగలేదు.ఈ దారి సరైనది కాదు,ఇంతటి శిథిల దేహంలో కొత్త ఆలోచనలు పుట్టవు గాక పుట్టవు అనిపించడంతో మెల్లగా తనువును కృశింపజెయ్యడం ఆపి మామూలు స్థితికి వచ్చాడు.తన ప్రాణ చైతన్యం తిరిగి వచ్చింది గానీ తనతో పాటు సాధన చేస్తున్న అయిదుగురు సహచరులు మాత్రం ఇతను సాధన మధ్యలో వదిలేసి భోగలాలసుడైనాడనే తిరస్కార భావంతో ఇతనికి దూరంగా వెళ్ళారు.ఒకరోజు సాయం సమయాన సమీప గ్రామం నుంచి సాధుసేవ కోసం వచ్చి పాయసం సమర్పించిన సుజాత అనే ఒక సంపన్న గృహస్థు కుమార్తె,"స్వామీ, ఈరోజు మీరు ఆశించినది పొందెదరు గాక!" అన్న శుభవచనంతో అతని మనస్సుకి సంతోషం కలిగింది. బోధివృక్షం కింద పద్మాసనస్థుడై ధ్యాననిమగ్ను డయ్యాడు.క్రమంగా అతనికి

చచ్చిపోయినవాడు ఆత్మహత్య చేసుకుంటున్నా నని చెప్పినా అది హత్యే అంటున్నారు.

"ఒక్కడు కొట్టుకుంటే మూర్ఛ,ఇద్దరు కొట్టుకుంటే కుస్తీ,ముగ్గురు కొట్టుకుంటే మస్తీ,పదిమంది కొట్టుకుంటే దొమ్మీ - మరి ఒక్కడు వందమందిని కొట్టితే ఏమవుద్దిరా" అన్న చెత్తమాటని పంచ్ దయలాగుగా వెండితెరమీద ఎవడైనా హెరో వేషగాడు వేస్తే నువ్వు వాడి ఫ్యానయితే ఎగిరెగిరి గంతులేస్తావు ఈల వేస్తావు, అలా కాక ఆ వేషగాడు నీ అభిమాన హీరో కాకపోతే కిందపడి గిలగిలా కొట్టుకుంటావు.కానీ ఇదేంటి, యూనివర్శిటీ లెవెల్లోకి వచ్చేసరికి టీనేజి లవ్వులు పోయి ఒంట్లో కొవ్వు పెరిగేసరికి పోటుగాళ్ళ మాదిరి భావి భారత సమాజం మనకోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నదనే కొత్త పిచ్చి తగులుకుని అందులో ఎవడికి నచ్చిన గ్రూపులో వాడు చేరి బయటకెళ్ళాక ఎటూ ఇవన్నీ వేస్ట్ అని తెలుస్తుంది గానీ ఇప్పటి మత్తులో మాత్రం కిందామీదా తెలియకుండా తన్నుకునే కుర్రసన్నాసుల గొడవని దేశం మొత్తానికి అంటిస్తున్నారు పనిలేక పిల్లితల గొరిగే కాంగ్రెసోళ్ళూ కమ్యునిష్టోళ్ళూ?



చూట్టానికి బావున్నాడు,చచ్చిపోయాడనగానే ఎవరికయినా బాధ కలిగించేట్టు ఉన్నాడు.అంటే చూట్టానికి బాగోకపోతే నీకు జాలి పుట్టదా యేంటి అని మీరడగొచ్చు.కానీ జనాలు ఫీలవడంలో ఆ తేడా అప్పుడప్పుడూ ఉంటుంది.జనంలో చూపులకి బావుండటమే అందం అనుకునే ధోరణి ఎక్కువ గనక బావుండని వాడు పోతే "ఇంత అనాకారిగా ఉన్నాడు,వీడు పోయినంతలో అందగాళ్ళకి కొదవేం రాలేదులే!" అనీ బావున్నవాడు చచ్చిపోతే "ఎంత బావున్నాడో,అక్కడొకడూ ఇక్కడొకడూ అన్నట్టున్న అందగాళ్ళలో ఒకడు తగ్గాడు గదా!" అనీ అనిపించటం సహజం.

మొదట ఈ ఆత్మహత్య వ్యవహారంలో ఇతని కులం ప్రస్తావన ఎందుకొచ్చిందో చూద్దాం.ఆత్మహత్య తనెందుకు చేసుకుంటున్నాడో స్పష్టంగా తేల్చి చెప్పకపోయినా తన ఉత్తరం ద్వారా తనని ఎవరూ భయపెట్టలేదనీ ఆత్మహత్యకు ప్రేరేపించలేదనీ స్పష్టంగా తేల్చి చెప్పాడు.ఇప్పుడు వీళ్ళు దానికి బాధ్యులైన వారిని హంతకులుగా నమోదు చేసి శిక్షించమంటున్నారు.అలా చెయ్యాలంటే నిర్భయ చట్టంలో స్త్రీ మీద జరిగిన అత్యాచారం అనే క్యాటగిరీని తీసుకున్నట్టు ఒక దళితుణ్ణి భౌతికంగా ఏమీ చెయ్యకపోయినా మానసికంగా వేదనకి గురి చేసి అతని చావుకి కారణమయ్యారు అనే కోణంలో తప్ప ఇతరుల్ని నిందితులుగా నమోదు చెయ్యటం కుదరదు - అది ఖాయం!ఆ ఉత్తరంలో ఎవరి పేరునయినా ప్రస్తావించి ఉంటే అప్పుడు వాళ్ళని అరెస్టు చెయ్యొచ్చు.తల్లి పరంగా కులాన్ని అన్వయించి సర్టిఫికెట్ తీసుకున్నా ఇప్పుడు ప్రభుత్వాధికారులు అది సరయినది కాదనీ అలా ఇచ్చిన అధికార్లని విచారించి చర్యలు తీసుకోవాలనీ ప్రయత్నిస్తున్నట్టు వింటున్నాం.మామూలు పరిస్థితుల్లో అయితే కులనిర్ధారణకు తండ్రినే చట్టాలు ప్రామాణికంగా తీసుకుంటాయి - ఇప్పటికిప్పుడు మారిస్తే తప్ప!

2016 జనవరి 30వ తేదీకి వేముల రోహిత్ చక్రవర్తి 27వ సంవత్సరం లోకి అడుగుపెట్టి ఉండేవాడు!కానీ గత జులై నెల నుంచీ అతనికి రావలసిన నెలవారీ స్టైయిఫండ్ 28,000 రాకపోవడం వల్ల జనవరి 17కు ఒక రోజు ముందు స్నేహితులతో నా పుట్టిన రోజుకి మీకు చిన్న ట్రీట్ కూడా ఇవ్వలేను అని చెప్పిన కొద్ది గంటల్లోనే ఉరి వేసుకుని చనిపోయాడు.పోలీసులకి దొరికిన ఆఖరి ఉత్తరం ఒక మహాకవి రాసిన విషాదకావ్యంలా ఉంది!కొంత కవిత్వం కొంత పశ్చాత్తాపం కలిసి ఉంది - ఆఖర్లో స్టైయిఫండ్ వచ్చాక ఇంటికి పంపించాల్సిన డబ్బుల గురించీ స్నేహితుడు రాంజీకి తీర్చాల్సిన అప్పు గురించీ చెప్పే భాగం తప్ప!

తండ్రి యేమో మా అబ్బాయి చాలా తెలివైన వాడు, ర్యాంక్ హోల్డర్! దళితుడని చెప్పుకుని రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగం తెచ్చుకోవాల్సిన ఖర్మ పట్ట లేదు అంటూ కులం మార్చినందుకు కొంత వ్యతిరేకంగా ఉన్నట్టు కనబడుతుంది.మావాడు చాలా ధైర్యస్థుడు,ఆత్మహత్య చేసుకునేటంత పిరికివాడు కాదు,విచారణ జరిపించాలి అంటున్నాడు.బహుశా ఎవరైనా హత్య చేసి ఆత్మహత్యగా భ్రమింప జేస్తున్నారనే అనుమానం అతని మాటల్లో కనిపిస్తున్నది.ఏమో, ఎజెండాల కోసం గెలుపు కోసం, అహాలు చల్లార్చుకోవటం కోసం, సంచలనం కోసం, ఫోకస్ కోసం పరమ క్రూరమైన రాజకీయాలు నడుస్తున్న ఈ కాలంలో ఏదయినా జరగొచ్చు!

తండ్రి ఒక హాస్పిటల్ ఆవరణలో గార్డు.తల్లి టైలర్ అని చదివినట్టు గుర్తు - కాబట్టి పెద్దగా ఆదాయం ఉన్న కుటుంబం కాదు గనక నా వరకు నేను దళిత ముద్ర వేసుకుని స్టైయుఫండ్ తీసుకోవటం గురించి తప్పు పట్టలేను.జగన్ లాంటి వాళ్ళు నొక్కేస్తున్న కోట్లతోనూ 2జీ,3జీ,4జీ స్కాములతోనూ పోలిస్తే అది పెద్ద

## రిజర్వేషన్లు ఎవడు గట్టిగా అడిగితే వాడికల్లా ఇచ్చెయ్యటమేనా?

ఒకప్పుడు వీరశైవం ఉధృతంగా ఉన్నకాలంలో గ్రామాలలో ఒక తంతు నడిచేది.వీరశైవంలో అతి ముఖ్యమైనది లింగధారణ చేసిన ప్రతివాడూ శివరూపమే అన్న సూత్రీకరణ,ఇది మొదట్లో ఆ శైవమతం వరకు అందరూ సమానం అనుకోవడానికి పెట్టిన నియమం, మంచిదే పాపం!ఇక జంగమదేవరల్ని అపర మాహేశ్వరులు అని పిలిచేవాళ్ళు. వీళ్ళు భిక్షాటన కోసం గుంపులు గుంపులుగా వూళ్ళమీద పడేవాళ్ళు.మళ్ళీ వూళ్ళలోకి వెళ్ళాక వీధుల్ని కూడా వాళ్ళలో వాళ్ళు తీరుగా పంచుకునేవాళ్ళు.ఖర్మకాలి ఎవరైనా గృహస్థు వీళ్ళకి భిక్ష వెయ్యకపోయినా, లేక ఆలశ్యం చేసినా విపరీతంగా రెచ్చిపోయేవాళ్ళు.ఇంట్లో చొరబడి నానా భీబత్సం చేసేవాళ్ళు, అది చాలదనుకుంటే శంఖధ్వానం - వూళ్ళో ఉన్న అందరు జంగమదేవరలకీ ఆహ్వానం అన్నమాట!ఇంక చూసుకోండి,ఇవ్వాళ్టి మాఫియాలూ ఆకు రౌడీలూ కూడా చెయ్యనంత అల్లరి చేసేవాళ్ళు.వీరముష్టి అనే మాట కూడా వీళ్ళని చూసే పుట్టించారు."సాగినంత కాలం నా అంతవాడు లేడందురు, సాగకపోతే చతికిలబడుదురు" అన్న సుకవివాక్యం ప్రకారం మొదట్లో హవాహవాయి అన్నట్టు నడిచిన యవ్వారమే తర్వాత మొత్తం శైవమే వెనక్కి జరిగి వైష్ణవం ముందుకు రావడానికి కారణమైంది.

ఇవ్వాళ రిజర్వేషన్ల కోటాలో వాటా కోసం జరుగుతున్న రగడలు చూస్తుంటే నాకు మళ్ళీ అదే వాతావరణం కనిపించి మళ్ళీ అదే పద్ధతిలో మొత్తం రిజర్వేషన్ల తంతు కూడా వీరశైవం మాదిరే అదృశ్యమైపోతుంది కాబోలు ననిపిస్తున్నది నాకు!నిన్నటి రోజున ఆంధ్రాలో కాపుల్ని బీసీల లిస్టులోకి ఎక్కించాలని రైలుబోగీలు తగలబెట్టి హింసాకాండ సృష్టించారు.అయిదు రోజులకి ముఖ్యమంత్రి హడావిడి ప్రకటన చెయ్యగానే ఆగిపోయింది.ఆపకపోతే వీళ్ళకిస్తే తమ వాటా తగ్గుతుందని బీసీల సంఘంవాళ్ళు ఆందోళన చెయ్యటానికి రెడీగా ఉన్నారు.ఇప్పుడు జాట్ కులస్థులు మొదలుపెట్టారు.ఎందుకొచ్చిన గోల అనుకుంటున్నారో ఏమో వీళ్ళకీ వాగుదానమో చెరువుదానమో చేసి వీళ్ళనిసముదాయించిచల్లబరుస్తారు లెండి!వీళ్ళు చల్లబడ్డాక ఇంకో కులంవాళ్ళు మొదలుపెడతారు - హనుమంతుడి తోకలాగ!రామాయణంలో కథాగమనానికి ఏ ప్రాధాన్యతా లేని ఒక విచిత్రమైన సన్నివేశం ఉంటుంది.ఒక వ్యక్తి స్వర్గారోహణ చేశాక కూడా అప్పుడప్పుడూ భూమి మీదకి వచ్చి తన శరీరాన్ని తనే తినివెళుతూ ఉండే  దివ్యపురుషుడి కథ ఒకటి ఉంది.అప్పుడది నాకు ఎందుకు రాశాడో,దాని ప్రయోజనమేమిటో అర్థం కాని మిస్టరీ అనిపించింది గానీ ఇప్పుడు కొందరు రాజకీయనాయకులు అడుగంటిపోయిన పాప్యులారిటీని పెంచుకోవటానికి పరిష్కారం లేని

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Prapancham+Oka+Nirantara+Bhogayatra](http://kinige.com/book/Prapancham+Oka+Nirantara+Bhogayatra)

* * *